మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 11 జూన్ 2024 

# ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## - జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్




**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్య తనిస్తూ స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం

మిగతా 2లో

# ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన మదనాపురం మండల ప్రభుత్వ ఉద్యోగి

- కొత్తకోట ఎంపీపీకి జన్మదిన శుభాకాంక్షలు
- ఉద్యోగి కొండ శ్రీనివాసులుకు సస్పెన్షన్ గిఫ్ట్..!
- కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదుతో సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్


GOVERNMENT OF TELANGANA

ORDER:

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఎన్నికల కోడ్ అమలులో ఉండగా అత్యుత్సాహం ప్రదర్శించిన మదనాపురం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పని చేస్తున్న కొండ శ్రీనివాసులు పై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సస్పెన్షన్ వేటు వేశారు. వివరాల్లోకి వెళ్లితే.... పెద్దమందడి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకుడిగా పని చేస్తున్న కొత్తకోట పట్టణానికి చెందిన కొండ శ్రీనివాసులు గత రెండు సంవత్సరాల నుంచి డిప్యూటేషన్ పై మదనాపురం మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు . పార్లమెంట్ ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీ వరకు ఉన్నప్పటికీ ఎన్నికల కోడ్ ను విస్మరించి కొండ శ్రీనివాసులు మే 31వ తేదీన కొత్తకోట ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో , వాట్సాప్ గ్రూపులలో ఎంపీపీ గుంత మౌనిక ఫోటో తో పాటు అతని ఫోటోతో ఉన్న సోషల్ మీడియా బ్యానర్ ఆపదలో ఆదుకునే దయాగుణం ఆమె సొంతం, ఆమె పలకరింపు ఓ ప్రేమ....

2లో




# జూరాలకు స్వల్పంగా వరద



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. గత కొన్ని రోజులుగా జూరాల ప్రాజెక్టు ఎగువన తెలంగాణ, కర్ణాటక పరిసర ప్రాంతాలలో వర్షాలు కురుస్తుండటంతో జూరాలకు వరద ప్రవాహం మొదలైంది. సోమవారం సాయంత్రానికి 3,806 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. ఈ సీజన్‌లో వర్షాలు కురుస్తుండటంతో కృష్ణానదికి స్వల్పంగా వరద మొదలైంది. ఈ సీజన్‌లో వరద ప్రవాహం క్రమంగా పెరగడంతో 3,806 క్యూసెక్కుల వరద నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతోంది. ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో సోమవారం ఉదయం పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 మీటర్లు కాగా.. ప్రస్తుతం 315.840 మీటర్లు, 4.936 టీఎంసీల నీరు నిల్వ ఉండగా ఎగువ ప్రాంతం నుంచి 3,806 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# గృహ జ్యోతి పై ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గృహ జ్యోతి అమలుపై మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఎస్ఇ పివి రమేష్ తో సోమవారం విద్యుత్ కార్యాలయంలో చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం అమలు చేస్తామని, ఎన్నికల కోడ్ వల్లనే ఈ పథకం ఆలస్యం అయిందని ఆయన చెప్పారు. ఎస్ ఇ రమేష్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 98 వేల వినియోగదారులు ఈ పథకాన్ని పొందుచున్నారని, ఇంకా ఇప్పటివరకు ఈ పథకం అమలు కానివారు గృహ జ్యోతి కోసం మున్సిపల్ కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు తో విద్యుత్ వినియోగదారుడి నెంబర్ తో అనుసంధానం చేయాలని ఆయన వినియోగదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ఎస్ఇ పివి రమేష్, డిఇ చంద్రమౌళి, ఎఇ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, వారి యంత్రాంగం చాలా చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి ప్రశంసించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున సోమవారం ఉదయం ఐ.డి ఒ. సి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం చేపట్టారు.ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి అకస్మాత్తుగా హాజరై పరిశీలించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం హైదారాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగే రాష్ట్ర ప్రజావాణి విభాగానికి ఇన్చార్జి అయిన ఆయన జిల్లాలో ప్రజావాణి ఏ విధంగా జరుగుతుంది స్వయంగా పరిశీలించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. చాలా సేపటి వరకు కూర్చొని ప్రజల ఫిర్యాదులు ఎలా తీసుకుంటున్నారు, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను గమనించారు.వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించి అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, వెబ్ కాన్ఫరెన్స్ లో ఉన్న మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కంప్యూటర్ లో ఆన్లైన్ చేయడం చూసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. హైదారాబాద్ లో సైతం రేపటి నుండి ఈ పద్ధతిని అనుసరిస్తామని చెప్పారు. తక్షణం పరిష్కరించాల్సిన ఫిర్యాదులను నేరుగా తనకు పంపేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల సమస్యకు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అదే విధంగా విద్యా, వైద్యం, వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. పాఠశాలల పునఃప్రారంభం ఘనంగా చేపట్టాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మామిడి ఆకు తోరణాలు, కొబ్బరి మట్టలు కట్టి పండగ వాతావరణం కల్పించాలని సూచించారు. ఇప్పటికే పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయాలు పూర్తి చేయడం జరిగిందని, వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బందిని నియమించడం పై రాష్ట్రస్థాయిలో ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
మంగళవారం
11 జూన్ 2024

## ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన మదనాపురం మండల ప్రభుత్వ ఉద్యోగి

(మొదటి పేజీ తరువాయి)



ఆమె చిరునవ్వు ఓ ధైర్యం... ఆమె మాట ఓ భరోసా... కొత్తకోట మండల ఎంపీపీ జనం మెచ్చిన నాయకురాలు శ్రీమతి గుంత మౌనిక మల్లేష్ గారికి జన్మదిన శుభాకాంక్షలు... అంటూ పోస్టు చేశాడు. సోషల్ మీడియాలో ఈ పోస్టును చూసిన కొందరు కాంగ్రెస్ నాయకులు ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగానే ఒక ప్రభుత్వ ఉద్యోగి ఇలాంటి పోస్టులు చేయడం ఏంటంటూ జిల్లా కలెక్టర్‌కు, జడ్పీ సీఈవోకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ జడ్పీ సీఈవోకు ఆదేశాలు జారీ చేయడంతో కొండ శ్రీనివాసులు ను సస్పెండ్ చేస్తున్నట్లు సర్క్యులర్ జారీ చేశారు. ఎంపీపీ జన్మదిన శుభాకాంక్షలు అంటూ చిన్న పోస్టు పెట్టిన పాపానికి సీనియర్ సహాయకుడు కొండ శ్రీనివాసులుకు సస్పెన్షన్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారని కొత్తకోట పట్టణంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసరా పెన్షన్ల కోసం 23, ధరణి సమస్యల పరిష్కారం కొసం 10 దరఖాస్తులతో పాటు మొత్తం 56 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యల పరిష్కారం పెట్టుకున్న దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

## జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు తన క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా కాలువల పరిశీలన చేయించాలని, ఎక్కడైనా పూడికతీత లేదా మరమ్మతు లాంటివి అవసరం అయితే వాటిని త్వరగా చేయించాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని. తెలియజేశారు. పాఠశాలల పునఃప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు పూర్తి అయ్యాయని, పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు అన్ని సిద్ధంగా ఉన్నాయని తెలియజేశారు. జిల్లాలో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు ఉన్నాయని, నకిలీ విత్తనాలను అరికట్టడానికి టాస్క్ ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నట్లు వివరించారు. అంతకుముందు అనంతరం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులను సాదరంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ల సర్వే గ్రామస్థాయిలో చేపడుతున్న ఇంటింటి నల్లా కనెక్షన్, సమస్యల పై సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారినీ ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ సంబరాలు



**గోపాలపేట మేజర్‌న్యూస్:** కేంద్రంలో నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకు న్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపర్తి జిల్లా మాజీ అధ్యక్షుడు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి మండల ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నారాయణ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి నాయకులు రాకాసి అరవింద్ రెడ్డి మాధవరెడ్డి మహిళా మండల అధ్యక్షురాలు అరుణమ్మ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్ చారి మండల ఉపాధ్యక్షులు రామన్ గౌడు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యత క్రమంలో సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ప్రజా వాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండలాల తహసిల్దార్ లతో వారి పరిధిలోకి వచ్చిన దరఖాస్తులను వెంటనే జాప్యం లేకుండా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు.

# సివిల్ సప్లై హమాలీలకు రేట్ల ఒప్పందం చేయాలి

### - సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సుధాకర్






**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సివిల్ సప్లై హమాలి లకు రేట్ల ఒప్పందం గడువు ముగిసి ఆరు నెలలు కావస్తున్న నేటికీ కొత్త రేట్ల ఒప్పందం చేయకపోవడం దుర్మార్గమని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలడుగు సుధాకర్ అన్నారు. సోమవారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల కలెక్టరేట్ ధర్నాలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సివిల్ సప్లై మరియు జిసిసి హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని బయోమెట్రిక్ విధానం వలన పెరిగిన పనిబరానికి అనుగుణంగా ఎగుమతి దిగుమతి రేట్లు 26 రూపాయల నుండి 35 రూపాయలకు పెంచాలని పౌరసరఫరాల సంస్థలు అమలు అవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను జిసిసి హమాలీలకు వర్తింప చేయాలని అన్నారు. అదేవిధంగా పిఎఫ్ అమలు చేయాలని ప్రమాద వశత్తు మరణిస్తే 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని గత ఒప్పందంలో అంగీకరించినట్లు తెలిపారు. ఈఎస్ఐ సౌకర్యం,60 సంవత్సరాలు పైబడిన హమాలీ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఐదు లక్షలు ఇవ్వాలని తెలిపారు. ఎం ఎల్ ఎస్ పాయింట్లలో స్వీపర్ల కనీస వేతనం పదివేల రూపాయలు ఇవ్వాలని, దహన సంస్కారాలకు 20వేల నుండి 30 వేలకు పెంచాలని బేళ్ళ ఎగుమతి దిగుమతి రేట్లు 200 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పర్వతాలు, సివిల్ సప్లై యూనియన్ నాయకులు యాదయ్య, గంగయ్య, చంద్రయ్య, గోపాల్, వెంకటయ్య, జంగయ్య, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఏకరూప దుస్తులు ఎంపీడీవో అందజేత

**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యను అభ్యసించే బాలికల దుస్తులను ఎంపీడీవో సుధాకర్ రెడ్డి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ అధికారి హేమలతకు ఆయన అందజేశారు సోమవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాక ముందే బాలికల అందరికీ ఉచిత ఏకరూప దుస్తులను పంపిణీ చేయడం సంతోషకరమన్నారు బడి ఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా ఉపాధ్యాయులు అదేవిధంగా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు కూడా కృషి చేయాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు మహమూద్ దేవర కద్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఐకెపి ఎపిఎం విష్ణు చారి కాంగ్రెస్ నాయకులు అశోక్ నాగరాజ్ అమ్రేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# అమ్మ ఆధర్శ పాఠశాలల తనిఖీ చేసిన డీఈఈ

**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ పాఠశాల, కళాశాలలో జరుగుతున్న మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని చైర్మన్ ,పంచాయతీ కార్యదర్శి నరేష్ లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాధవి తదితరులు ఉన్నారు.



# బాధిత కుటుంబానికి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన మండ్ల బాలమ్మ (73) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి కుమారుడు ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఆదిత్య రెడ్డి ఆర్థిక సహాయం కింద డబ్బులు పంపించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని టౌన్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఈ విషయాన్ని డాక్టర్ జిల్లెల్ల ఆదిత్యరెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయాన్ని పంపించారు ఆ రూపాయలను నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవరాజు యాదవ్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం ప్రవీణ్ కుమార్ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు పుల్లా యాదవ్ తదితరులున్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలో గాంధీనగర్ 20వ వార్డుకు చెందిన సారంగి కోటయ్య మృతి చెందాడు. ఈ విషయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్యఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మృతుని కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, కురటి నరేష్ ,ఏరువా వెంకటేష్‌లు సారంగి కోటయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# స్కూల్ యూనిఫార్మ్స్ పంపిణీ చేసిన సీసీ జయరాజ్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మార్లబీడు గ్రామం మరియు ర్యాలంపాడు గ్రామంలో స్కూల్ యూనిఫామ్స్ అందజేయడం జరిగినది సీసీ జయరాజు వివోఏలు రాధమ్మ లలిత గ్రామ సంఘం లీడర్లు పద్మమ్మ సుజాతమ్మ కరుణమ్మ, తిములమ్మ హసీనా బేగం రాధమ్మ అంగన్వాడీ టీచర్స్ స్వయం సహాయక సంఘ సభ్యులు తిమ్మోతి పాల్గొనడం జరిగినది.

# నాయబ్ తహశీల్దార్‌గా నాగేంద్ర ప్రసాద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నాయబ్ తహశీల్దార్ గా నాగేంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. నారాయణ పేట జిల్లా కలెక్టర్ పర్సనల్ సెక్రెటరీ గా విధులు నిర్వహిస్తు బదిలీ పై కృష్ణ మండల నాయబ్ తహశీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.

# జిల్లా ఇంటర్ మీడియట్ అధికారులపై ప్రజావాణి లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన బంజార గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా విద్యాశాఖ, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారులపై ప్రజావాణి లో బంజార గిరిజన విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా లో విద్యాశాఖ వైఫల్యంపై కలెక్టర్ తేజస్ నందలాల్ , రాష్ట్ర ప్లాని%శీ%గ్ బోర్డు చైర్మన్ చిన్నారెడ్డి కి వనపర్తి జిల్లా లో విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉన్నారని జరుతున్న అన్యాయాల గురించి సామాజిక మాధ్యమాలలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేదని ప్రజావాణి లో ఫిర్యాదు చేశారు. కొత్తకోట మండల పరిధిలో ఉన్న శ్రీనిధి గ్లోబల్ స్కూల్ 50 అడుగుల దూరంలో పెట్రోల్ బంక్ 20 అడుగుల దూరం లో ఉన్న వైన్ షాప్ ఉన్న పాఠశాలకు అనుమతి ఇచ్చిన జిల్లా విద్యాశాఖ ఈ పాఠశాల గుర్తింపు వెంటనే రద్దుచేయాలని ఆయన కోరారు . వనపర్తి పట్టణ పరిధిలో మామ్స్ విజన్ హై స్కూల్ 2019 వచ్చిన రిజల్ట్స్ 2024 ఫ్లెక్సీ లో కళాశాలలో చదివే విద్యార్థుల మార్కులు వేస్తూ ప్రచారం చేస్తూ తల్లి దండ్రులను తప్పు ద్రోవ పట్టిస్తు ప్రజలను మోసం చేస్తున్నారని అధికారులకు చెప్పిన పెడ చెవిన పెట్టారని వనపర్తి పట్టణంలో ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల యజమాన్యం బూటకపు మార్కులు చూపిస్తూ చాలా పాఠశాలలు ప్రచారం చేస్తున్నారని కలెక్టర్ కి పిర్యాదు చేశారు. వనపర్తి పట్టణ ప్రభుత్వ జూనియర్ కాలేజీ లలో యన్.సి . సి లేకపోవడంతో విద్యార్థులు నష్ట పోతున్నారని గత సంవత్సరం విద్యార్థులకు అన్యాయం జరిగిందని ఆయన తెలిపారు.

# అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించాలి

**- జిల్లా ప్రోగ్రాం అధికారి రామచంద్రరావు**





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఏఎన్ఎంలు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆశాల సహకారంతో 30 సంవత్సరాలు దాటిన వారందరికీ అసంక్రమిక వ్యాధుల గురించి స్క్రీనింగ్ నిర్వహించాలని, అందరికీ ఆబాకార్డులు జనరేట్ చేయాలని, ఎంఎల్‌హెచ్‌పిలు వారి పరిధిలోని ఎన్సిడి మందులు వాడుతున్న వారందరినీ ప్రతినెలా ఫాలో అప్‌చేసి ట్రీట్మెంట్ పెట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సమావేశ మందిరంలో పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని ఎమ్ ఎల్‌హెచ్‌పిలకు, ఏఎన్ఎంలకు, డాటా ఎంట్రీ ఆపరేటర్ కు ఎన్ సి డి కార్యక్రమం నందు నిర్వహిస్తున్న స్క్రీనింగ్ గురించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ప్రతినెల 10% జనాభాను లక్ష్యంగా నిర్దేశించుకుని 30 సంవత్సరాలు దాటిన వారందరికీ స్క్రీనింగ్ చేయాలని సూచించారు. తదనంతరం వారికి రీ ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్ అశోక్, పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సూపర్వైజర్లు సుబ్బలక్ష్మి, సూర్యనారాయణ పాల్గొన్నారు.

# బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న బీజేపీ నాయకులు





**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ భవిష్యత్‌లో తెలంగాణాలో బీజేపీ బలపడి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా రాబోయే ఐదేళ్లలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండడంవల్ల తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కి కేంద్రమంత్రి పదవి, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని బలోపేతం చేసి నందుకు బండి సంజయ్‌కి కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించడం తెలంగాణ రాష్ట్రాన్ని బలోపేతం చేయడానికి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవులు ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని నాయకులకు కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, బిజెపి రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ ఏ సీతారాములు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి రామన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా బిజెపి మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా, పెద్ద ఎత్తున కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబనికి ఆర్థిక సహాయం అందించిన బీజేపీ పార్టీ

**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలో నీ నాగపూర్ గ్రామానికి చెందిన దొడ్డి ఎల్లమ్మ (45) సం ,అనే మహిళ కొన్ని అనారోగ్య కారణాల వల్ల మృతి చెందడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు అజయ్ గౌడ్ ,కార్యకర్తలు కలిసి పార్టీ తరపున మృతురాలి కుటుంబనికి బాసటగా నిలుస్తూ ఎల్లమ్మ భర్త నిరంజన్ కు భారతీయ జనతా పార్టీ తరఫున 5000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జమ్ములు,శ్రీశైలం, పరుషరాములు, మల్లేష్, రాము పాల్గొన్నారు.



## డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే కేటాయించాలని తహసిల్దార్‌కు వినతి



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలో నిర్మించిన డబల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లబ్ధిదారులకు వెంటనే కేటాయించాలని కోరుతూ సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు, ఏపీ మల్లయ్య మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు త్వరగా లబ్ధిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు డోర్స్, వాటర్ ట్యాంకులు లేక అస్తవ్యస్తంగా మారిందని అందులో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు, పేద ప్రజలు అద్దె ఇండ్లలో ఉంటూ నాన్న అవస్థలు పడుతున్నారని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి లబ్ధిదారులకు ఇండ్ల కేటాయింపు చేయాలని కోరారు, పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పద్మ, జయమ్మ, భాగ్యమ్మ, నరసింహ, సుభాన్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**పెంట్లవెల్లి మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికురాలు సులిగిరి పెంటమ్మ ఆదివారం నిద్రలోనే మృతిచెందగా వారి పార్థివ దేహానికి సోమవారం ఎక్సైజ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వారు నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆర్థిక సాయం చేశారు.ఆయన వెంట మండల నాయకులు, ఎక్స్ ఎంపీపీ గోవింద్ గౌడ్ గారు,వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, నాగిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఈశ్వరయ్య, నరేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

### - ఏఎస్ఐలుగా ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుల్ రెడ్యానాయక్, కానిస్టేబుల్ కథలప్ప



**నారాయణపేట టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని పేట పోలీస్‌స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హెచ్‌సి 1430 కథలప్ప, ఎస్‌బిలో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న హెచ్‌సి 1481 వి. రెడ్యానాయక్ లు ఏఎస్ఐలుగా ప్రమోషన్ పొందినందుకు సోమవారం రోజు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్పీ వారికి ఎఎస్ఐ ర్యాంక్ వన్ స్టార్‌ను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది అని అన్నారు. విధి నిర్వహణలో ఎక్కడ విధులు నిర్వర్తించిన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిసిఐ రామ్‌లాల్ పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆశీస్సులతో పల్లెల్లో అన్నింట శుభం చేకూరలని బోనాల పండుగ



**లింగాల, (బల్మూర్) మేజర్‌న్యూస్:** గ్రామదేవతల ఆశీస్సులతో పల్లెల్లో అన్నింట శుభం చేకూరుతూ సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల కేంద్రమైన బల్మూర్ లో బోనాల పండుగ సోమవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.గత ఏడాది పునః ప్రతిష్ఠించిన బొడ్రాయి, కోటమైసమ్మ వార్షికోత్సవ ఉత్సవాలు శనివారం ప్రారంభం కాగా శక్తి పూజారి చంద్రకంటి గిరి బైండ్ల ఆధ్వర్యంలో 10మంది శక్తి పూజారుల బృందం సాంప్రదాయ రీతిలో, శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుండి బంధుమిత్రులు తరలి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ముగింపు ఉత్సవాలలో భాగంగా సోమవారం బోనాల జాతరలో గ్రామంలో మహిళలు ఇంటికోబోనం తీశారు. మహిళలు బోనాల కుండలను అందంగా అలంకరించుకొని తలపై పెట్టుకుని ఊరేగింపుగా గ్రామ దేవత అయిన పోచమ్మ ఆలయానికి చేరుకొని పసుపు, కుంకుమ చీరసారేలు, భోజన(బోనం) నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జమటిక నాదులు, డప్పు చప్పుళ్ల మధ్య పోతురాజుల విన్యాసాల నడుమ శక్తి పూజారి చంద్రకంటి గిరి బైండ్ల ఆధ్వర్యంలోని బృందం ఆటపాటలు సాంప్రదాయ నృత్యాలు, మహిళల బొడ్డెమ్మలు, యువకుల కోలాటాలు భక్తి గీతాలు మధ్య ప్రధాన వీధులలో సాగిన బోనాల ఊరేగింపు అందరిని అలరించాయి. వర్షాలు సమృద్ధిగా పడి పాడి పంటలు బాగా పండాలని గ్రామంలో ఎలాంటి రోగాలు రాకుండా చూడాలని,గ్రామం సస్యశ్యామలంగా ఉంటూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతూ భక్తులు పోచమ్మ అమ్మవారికి వేడుకుంటూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకున్నారు.

## గ్రామపంచాయతీ కార్మికురాలి కుటుంబానికి10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

### - సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు డి.ఈశ్వర్



**పెంట్లవెల్లి మేజర్ న్యూస్:** పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జట ప్రోలు గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్మికురాలిగా పెంటమ్మ గత 15 సంవత్సరాల నుండి పనిచేస్తూ ప్రమాదవశాత్తు గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకుని సిఐటియు మరియు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వచ్చి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ వర్కర్ పెంటమ్మ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెల్లించి, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించి, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ వర్కర్ పెంటమ్మ గ్రామ ప్రజలు బాగుండాలని కరోనా సమయంలో ప్రాణాలకు సైతం తెగించి ప్రజలకు గ్రామానికి సేవలు అందించాలని గుర్తు చేశారు కాబట్టి ప్రభుత్వం న్యాయం చేయాలని వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి సుల్తానా బేగం చేతుల మీదుగా దహన సంస్కరణలకోసం పదివేల రూపాయలు చెక్కు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం మల్లేష్ కోశాధికారి చిట్టెమ్మ జిల్లా నాయకులు మహమూద్ మండల నాయకులు కృష్ణయ్య, ఎల్లమ్మ దేవమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు తరుణ్ సిపిఎం పార్టీ నాయకులు హనుమంతు, గోపాల్ శ్రీనివాసులు, లక్ష్మయ్య గ్రామ కారోబార్ ఖాజ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన చేపట్టాలి : తహసిల్దార్‌కు బిసి సేన వినతి



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** గతంలో ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎలక్షన్లకు సంభందించిన రిజర్వేషన్ల ప్రక్రియకు లైన్ క్లియర్ చేయాలని బీసీసీ మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, మండల ప్రధాన కార్యదర్శి గొడుగు నరసింహులు డిమాండ్ చేశారు. సోమవారం వారు జడ్చర్ల తహసిల్దార్ సత్యనారాయణ రెడ్డికి బీసీ సేన ఆధ్వర్యంలో మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6 నెలల లోపు బీసీ కులాల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగుస్తున్న బీసీ కులాల గణన, చేపట్టకపోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడుతుందని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాల గణన చేపట్టి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒకేరోజులో సకలజనుల సర్వే నిర్వహించి సబండావర్గాల ప్రజల సంపూర్ణ సమాచారాన్ని సేకరించిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారం గడువు లోపల రాష్ట్రంలోని బీసీల జనాభా గణన సంపూర్ణంగా చేపట్టవచ్చున్నారు. ఇంకా ఆలస్యం చేస్తే బిసి సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గోపాల్, వెంకటేష్, శివశంకర్ ,రాములు, సుధాకర్, జహంగీరు పాల్గొన్నారు.

## సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలి : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట, మేజర్ న్యూస్:** సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 14 ఫిర్యాదులను స్వీకరించారు అవి: భూముల పంచాయితీ సంబంధించి -08, ఫ్యామిలీ గొడవలు -03, యాక్సిడెంట్ సంబంధించి-01, కులా పంచాయతీ-01, చీటింగ్ కేసు- 01కి మొత్తం 14 ఫిర్యాదులు రావడం జరిగింది. వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సిఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని, బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సమయంలో డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

## ప్రజావాణికి వచ్చే దరఖాస్తులు ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ బి.ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి కలెక్టర్ ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్లు కుమార్‌దీపక్, సీతారామారావు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులని త్వరిత గతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణికి వచ్చిన వారు మళ్లీ పదే పదే రాకూడదని అర్జీలను బట్టి వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో సమస్య పూర్వపరాలను వివరించాలన్నారు. అప్పుడే ప్రజావాణిపై ప్రజలకుఒక నమ్మకం ఏర్పడుతుందని చెప్పారు. ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు. భూ సమస్యల పై 07 ఫిర్యాదులు అందాయని, డిపిఒ, ఆర్ డబ్ల్యు ఓ, వెటర్నరీ, ఎంపీడీవో, ఏ డి ఎస్ ఎల్ ఆర్, డీఈవో, లేబర్ ఆఫీస్ శాఖలకు ఒక్కొక్కటి చొప్పున ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తలసాని శంకర్ యాదవ్ మృతి పట్ల సంతాపం తెలిపిన రావుల



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సోదరుడు తలసాని శంకర్ యాదవ్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎం.పి, రాష్ట్ర బి.ఆర్.ఎస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి రావుల చంద్రశేఖరరెడ్డి శంకర్ యాదవ్ పార్థివదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. రావుల మాట్లాడుతూ తలసాని కుటుంబంతో తనకుఅత్యంతానుబంధం ఉందని,శంకర్ యాదవ్ తనకు సొంత తమ్ముడులాంటి వాడని ఆయన అన్నారు. తలసాని శ్రీనివాసయాదవ్ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఆయన కోరారు. రావుల వెంట జడ్పీటీసీ భీమన్న,దొడ్ల రాములు తదితరులు ఉన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి




**వనపర్తి క్రైమ్, మేజర్‌న్యూస్:** ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఇంచార్జీ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి జిల్లా అడిషనల్ ఎస్పీ ఫిర్యాదులను అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి పరస్పర గొడవలు 03, భార్యాభర్తల ఫిర్యాదులు 01, భూ తగాదా ఫిర్యాదులు 04 మొత్తం 8 ఫిర్యాదులు అందాయి.

## చల్లబడిన వాతావరణం..

# నిలిచిన కుమ్మరి కుండల అమ్మకం

### - వేసవి వచ్చిందంటే ఠక్కున గుర్తొచ్చే మట్టి కుండకు ఆదరణ తగ్గి కన్నీరు కారుస్తున్న కుమ్మరి



**నారాయణ పెట్ మేజర్, న్యూస్ :** ఇదివరకు ఎండాకాలం వచ్చిందంటే చాలు ఊరు ఊరంతా కుమ్మరివాడ వైపు అడుగులు వేసేది. ఇప్పుడు వన కాలం వచ్చేస్తుంది. వాతవరణం ఒక్కసారిగా చల్లబడింది. అంతేవిధంగా కుమ్మరుల కుండల అమ్మకం కూడా చల్లబడి పోయింది. అమ్ముడు పోని కుండలను జాగ్రత పడుతూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. తయారు చేసిన కుండలను నిలువ చేయడానికి ఇంట్లో స్థలం లేక ఇబ్బంది పడుతున్నారు. వేసవి లో తప్ప వన, చాలి కాలం లో కుమ్మరి కుండలు అమ్ముడు పోక జీవనం ఇబ్బంది పడుతున్నారు. తొలి పండగ ఉగాది వచ్చిందంటే కొత్తకుండలో పచ్చడి పెట్టాల్సిందే. పెళ్లికి బాజాభజంత్రీల కన్నా ముందు 'ఐరోన్ల' కుండల కోసం కుమ్మరికి పని పురమాయించని ఇల్లు వుండేది కాదు. మట్టినే నమ్ముకుని కుండలు చేసే కుమ్మరి వాడలు ఒకప్పుడు యేడాది పొడవునా చల్లగా వుండేవి. కాలం మారింది. కులవృత్తులకు కాలం చెల్లింది. కుండల స్థానంలో వచ్చిన ఫ్రిజ్‌లు వారి జీవితాలపై మట్టిగొడితే, బిందెలు, వాటర్ ఫిల్టర్లు వారి ఆశలపై నీళ్లు చల్లాయి. అయినా సరే సారె తిప్పిన కుమ్మరి కాలచక్రంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా మారుతూ అస్తిత్వపోరాటం చేస్తూనే వున్నారు. కుమ్మరివాడలు ఊళ్లలో కనుమరుగవుతున్నా జిల్లా కేంద్రం పేటలో ఇప్పటికీ తమ ఉనికిని చాటుకుంటున్నాయి. నగరం చుట్టుపక్కల భూములకు రెక్కలు వస్తుండటంతో క్రమక్రమంగా కుమ్మరివాడల ఉనికి ప్రమాదంలో పడింది. చెరువుల్లో మట్టిని బట్టీలకు, పొలాలకు తరలించడం తో కుండల తయారీ కోసం మట్టి దొరక్క కిలోమీటర్ల దూరం వెళ్లి బంకమట్టిని కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. దీనికి తోడు ఈ కులవృత్తిని స్వీకరించేందుకు యువతరం అనాసక్తిని ప్రదర్శిస్తోంది. తమ తర్వాతి తరం ఈ వృత్తిని కొనసాగించే అవకాశాలు లేవని స్వయంగా కుమ్మరి కులస్థులే చెబుతున్నారు. బట్టీలు పెట్టాలంటే విశాలమైన స్థలం అవసరం. కుంచించుకుపోతున్న కుమ్మరివాడల్లో ఇది పెద్ద సమస్యగా మారుతోంది. అంతేగాక కుండలు కాల్చేందుకు ఉపయోగించే కలప, గడ్డి, పిడకలు కూడా దొరకడం గగనమయ్యింది. కుమ్మరివాడల్లో కుండలు, బట్టీల తయారీకి, కాల్చేందుకు ఇబ్బందులు చాలానే వున్నాయి. ఉన్న స్థలం సరిపోవడం లేదు. కుమ్మరివాడలకు ప్రభుత్వం ఎక్కడైనా స్థలం కేటాయించాలి. లేదంటే వీటి తయారీ మరింత తగ్గే అవకాశం ఉందని కుమ్మరులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. కులవృత్తులు కూలబడుతున్నాయి. ఆధునిక పోకడల్లో చేతి వృత్తులు కునారిల్లుతున్నాయి. వేసవి వచ్చిందంటే ఠక్కున గుర్తొచ్చే మట్టి కుండకు ఆదరణ తగ్గి కన్నీరు కారుస్తోంది. ఆ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న అనేక మంది కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కుండలు దీర్ఘకాలిక మన్నిక లేకపోవడంతో ప్రజలు వాటి స్థానంలో లోహపు పాత్ర వినియోగిస్తున్నారు. దీంతో మట్టి పాత్రలకు గిరాకీ తగ్గింది.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన చేతి వృత్తి మీద ఆధారపడే కుమ్మరి కులానికి ఎటువంటి ఆర్థిక సాయం అందించడంలేదని వారు చెబుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి కుమ్మరి కులస్తులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. అవసరమైతే కుండల తయారీ శిక్షణాకేంద్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు నియోజకవర్గంలో రెండెకరాల స్థలాన్ని కేటాయించాలి. కుండల తయారీకి అవసరమైన మట్టిని చెరువులు, కుంటల నుంచి ఉచితంగా అందజేయాలి. గ్రామాల్లో కుమ్మరి వాముల ఏర్పాటుకు కూడా స్థలాన్ని కేటాయించడంతోపాటు కుండలను విక్రయించుకునేందుకు దుకాణా సముదాయాన్ని ఏర్పాటు చేయాలని కుమ్మరులు కోరుతున్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రములో భారీగా సంబరాలు





**రేవల్లి మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రేవల్లి మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అజయ్ గౌడ్ మాట్లాడుతూ దేశంలో పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా భారతీయ జనతా పార్టీ మెజార్టీ స్థానాలు గెలుపొంది ,ఆదివారం రోజు భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాన మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా రేవల్లి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చడం జరిగింది.వ ండల కేంద్రంలో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. భారీ సంఖ్యలో పార్టీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు, దేశంలో 1962సం తర్వాత వరుసగా మూడోసారి కేంద్ర ప్రభుత్వం ను ఒకే పార్టీ (ఒకే ప్రధాన మంత్రి) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది అని తెలిపారు.రానున్న కాలంలో బీజేపీ ప్రభుత్వ అధికారంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని,నూతన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారత దేశాన్ని ప్రపంచానికి దిశానిర్దేశం చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్,బిజెపి సీనియర్ నాయకులు కృష్ణయ్య, ప్రతాప్ రెడ్డి, ఒగ్గు పరశురాం, దొడ్డి మల్లేష్, జములు, శ్రీశైలం, సైదులు, నరేష్, తులసి రామ్ తిరుపతి, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పంటలపై రైతులకు అవగాహన సదస్సు





**వంగూరు మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులకు మండల కేంద్రం సమీపంలోని వైవి ఫంక్షన్ హాల్లో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సులో కెవికె కోఆర్డినేటర్ ప్రభాకర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో వేసే పంటలు పత్తి వరి సాగులో సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ లో వేసే మెట్ట పంటలకు కావలసిన పత్తి మొక్కజొన్న కంది విత్తనాలను అధిక దిగుబడినిచ్చే ప్రభుత్వ గుర్తింపు పొందిన నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. వరి సాగులో డ్రం సీడర్ పద్ధతిని వాడాలన్నారు. పంటలకు కావలసిన ఎరువులు కలుపు నివారణకు చేపట్టాల్సిన విషయాలపై రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కెవిఎన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ రాజా రంగారావు వ్యవసాయ అధికారిని తనూజ ఏఈఓలు రైతులు పాల్గొన్నారు.

## నేడు డిఇఓ కార్యలయంలో ప్రమోషన్ పోస్ట్ కు అప్ గ్రేడేషన్ ప్రక్రియ

**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లాలోని ఎల్ఫీ తెలుగు, హిందీ పీఈటీ ల అప్ గ్రేడేషన్ కొరకు అర్హులైన 3 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని, ప్రమోషన్ పోస్ట్ కు తగిన విద్యార్హతలున్న వారు మంగళవారం రోజు సర్టిఫికెట్ వేరిఫికేషన్ కు సర్వీస్ బుక్, ఒరిజినల్ కుల ధృవీకరణ పత్రం, అన్ని అర్హత సర్టిఫికెట్లు, అపాయింట్‌మెంట్ సంబంధిత ఆర్డర్ కాపీలు, ర్యాంక్ కార్డ్ మొదలైనవి. ఏదైనా ఉంటే క్రమశిక్షణ/శిక్ష విధించడం/చనిపోవడం కాని ఆదేశాలు అలాగే సర్వీస్ పుస్తకంలో నియామకం వివరాలు, విద్యార్హతలు, 317 వివరాలు, ఇతర పనిష్మెంట్ ఏవైనా తెలిపే పేజీల అటెస్టెడ్ కాపీ ఫిజికల్ హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్లు ఏవైనా ఉంటే వెరిఫికేషన్ ఫారం తో బాటు పైన తెలిపిన ఒరిజినల్స్, రెండు సెట్ ల జిరాక్స్ కాపీలను అటెస్టెడ్ కాపీలు వేరిఫికేషన్ కోసం తీసుకుని నారాయణ పెట్ కేంద్రం లోని డివో కార్యాలయానికి మంగళవారం ఉదయం గం. 10:30 గం,, లకు చేరుకోవాలని జిల్లా విద్యాధికారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## ఎల్ఓసి అందించిన ఎమ్మెల్యే యెన్నం



**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహబూబ్ నగర్ జిల్లా కేంద్రానికి చెందిన సిహెచ్ తిరుపతమ్మ భర్త వెంకటేష్ కి చికిత్స నిమిత్తం రూ : 2,10,000/- రూపాయల ఎల్ఓసి కాపిని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## యువకుడిపై ఇద్దరు వ్యక్తుల దాడి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** తీవ్ర గాయాలతో ప్రాణాపాయస్థితిలో రోడ్డుపైకి వచ్చిన శివ అనే యువకుడు ఇద్దరు వ్యక్తుల నుంచి ప్రాణాలు కాపాడుకున్న ఘటన నవాబ్ పేట మండల కేంద్రంలోని యన్మంగండ్ల సమీపంలో ఉన్న పెట్రోల్ పంపు దగ్గర చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జడ్చర్ల మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన శివ అనే యువకుడిని కారూర్ గ్రామానికి కావలి శ్రీనివాస్ తన అల్లుడితో పాటు దాడి చేసినట్లు తెలుస్తోంది.ఆ కొట్లాట ఎందుకు జరిగింది అనే విషయం పై ఇంకా తెలియాల్సి ఉంది.ఈ విషయం పై ఎస్సై అభిషేక్ రెడ్డిని వివరణ కోరగా యువకుడిపై దాడి జరిగిన విషయం పై ఎలాంటి ఫిర్యాదు అందలేదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసిన వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేస్తాం అని అన్నారు.నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.ప్రస్తుతం తీవ్ర రక్తగాయాలతో ఉన్న శివ అనే యువకుడిని ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన వైద్యం కోసం పంపించినట్లు ఎస్సై అభిషేక్ రెడ్డి తెలిపారు.

## నేడు రైతు నేస్తం



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మండలం మాగనూర్ రైతు వేదిక భవనంలో నేడు మంగళవారం ఉదయం 9 గంటల నుంచి 10:30 గంటల వరకు కృష్ణ ,మాగనూర్ ఉమ్మడి మండల రైతులందరికీ రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు, ఆదర్శ రైతుల చేత వరి సాగు మరియు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి పంట సాగుపై యజమాన్యం పద్ధతులు,వివిధ రకాల పంటల సాగుపై అధిక దిగుబడినిచ్చే వంగడాల పైన అవగాహన, శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు పంటలకు సంబంధించిన పద్ధతులను సలహాలు, సూచనలు నేర్చుకోవాలని పేర్కొన్నారు. కాబట్టి సకాలంలో రైతులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

## రాజేష్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని అల్లి పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజేష్ గౌడ్ ఈమధ్యనే మరణించారు. ఆ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సోమవారం అల్లి పూర్ లోని రాజేశ్ గౌడ్ ఇంటికి వెళ్ళి రాజేశ్ గౌడ్ కు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాలుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని ఆర్ అండ్ బి అధికారులకు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాలు జారీచేశారు. సోమవారం సాయంత్రం ఆర్అండ్‌బి అధికారులతో తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ పరిధిలోని ముఖ్యమైన రోడ్లు ఆర్ అండ్‌బి పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు అలాగే, స్థానికంగా ఉన్న పాత భవనాలకు అవసరమైన చోట మరమత్తులు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఇ సంధ్య, ఇ ఇ శ్రవన్ ప్రకాష్ సమీక్ష లో పాల్గొన్నారు.

## చెన్నపాడు బీరప్ప, పుట్టల ఎల్లమ్మ ఉత్సవాలు



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మియాపూర్ గ్రామంలో గోపాల ఓడే వంశస్థుల ఆధ్వర్యంలో వారి ఆరాధ్య దైవం చెన్నుపాడు బీరప్ప, చెన్నుపాడు పుట్టల ఎల్లమ్మ దేవతల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మియాపూర్ గ్రామంలో బీరప్ప, ఎల్లమ్మ ఉత్సవాలను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో దర్శించుకొని బండారుతో మొక్కలు చెల్లించుకుని అనంతరం పొట్టేలను బలి ఇచ్చి తమ వంశాభివృద్ధి చెందాలని ముక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో బంధుమిత్రులు, ఆడపడుచులు వేలాదిమందిగా బీరప్పను దర్శించుకుని ఘనంగా పండగను నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి 9 సంవత్సరాలకు ఒకసారి ఉత్సవాలు నిర్వహిస్తారని అందులో భాగంగా సోమవారం నిర్వహించిన ఉత్సవాలు తమకు అభివృద్ధిని ఆకాంక్షించే విధంగా మొక్కుకోవడం జరిగిందని వారన్నారు. కార్యక్రమంలో గోపాల, ఓడే వంశస్థులు గోపాల మల్లయ్య, గోపాల దేవేంద్రం, గోపాల తరుణ్, ఓడే ఆంజనేయులు, ఓడే బీరయ్య, ఓడే పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారా అందిన ఫిర్యాదులకు తక్షణమే పరిష్కరించాలి

### -జిల్లా కలెక్టర్ జి.రవినాయక్




**మహబూబ్ నగర్ ,మేజర్ న్యూస్:** సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి ద్వారా ప్రజలు అందించిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించబడిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల నుండి రెవెన్యూ,సర్వే ల్యాండ్ రికార్డ్స్ శాఖ,పంచాయతీ రాజ్,స్త్రీ శిశు,సంక్షేమ శాఖ,ఎస్.సి.అభివృద్ధి శాఖ,ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు అంద చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్ లను ఆదేశించారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ప్రతి రోజు టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పెండింగ్ దరఖాస్తుల పురోగతి సమీక్షిస్తారని అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ యస్.మోహన్ రావు, డి.అర్. ఓ .కె.వి.వి.రవి కుమార్,జడ్.పి.సి. ఈ. ఓ రాఘవేంద్ర రావు,డి.అర్.డి. ఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎస్ఐ డి నాగన్నని సన్మానించిన మండల యువకులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల ఎస్సై డి. నాగన్న జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలోని సోమవారం నాడు. మండల కేంద్రానికి చెందిన యువకులు.. మండల జర్నలిస్టు సంఘం ఉపాధ్యక్షులు. జి. ఎల్లస్వామి. జెఎస్ 24 నరసింహ. స్టేషన్ శీను.రాజు.మన్యంకొండ ఆశన్న .లక్ష్మణ్ .ప్రసాద్. మొగులయ్య.. తదితరులు పాల్గొని. ఎస్సై.నగన గారిని కలిసి సలవుతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపారు.

## కొత్తపల్లి గ్రామంలో టీబీ నివారణ పరీక్షలు



**నవాబ్ పేట మేజర్న్యూస్:** జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కృష్ణ ,టీబీ నివారణ అధికారి డాక్టర్ఎండీ రఫీక్ ఆదేశానుసారంగా నవాబుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ నరేశ్ చంద్ర ఆధ్వర్యంలో కొత్తపల్లి ఉపకేంద్రపరిధిలో కొత్తపల్లి గ్రామంలో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించేటందుకు ఏసిఎఫ్ క్యాంప్ నిర్వహించారు. ఈ క్యాంపులో భాగంగా159 అనుమానితులకు ఎక్స్రే తీయడం, కళ్ళేపరీక్షలు చేసారు. క్యాంపులో భాగంగా వైద్య సిబ్బంది రాములు ఎంపీహెచ్ఈఓ, శ్రీనివాసులు డీపీఎంఓ, శ్రీను హెచ్ ఎస్,శరభలింగం హెల్త్ అసిస్టెంట్, వినోద్ ఎల్ టి,బాలరాజ్ టిబి ల్యాబ్ సూపర్వైజర్, రాజు ఎస్ టి ఎల్ ఎస్, కృష్ణ ఎక్స్ రే టెక్నీషియన్, పుష్ప స్థానిక ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు కమలమ్మ నూర్జహా అంజమ్మ ,పార్వతమ్మ, నర్సింగమ్మ రాజేశ్వరి ,ప్రమీల ,నిర్మల, అంజమ్మ భాగ్యమ్మ పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లోపం.. తాగునీరు కలుషితం



**మిడ్జిల్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మసి గుండ్లపల్లి గ్రామంలోనీ మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ దగ్గర కలిసితమైన తాగునీరు సరఫరా అవుతుంది వాటర్ ట్యాంక్‌లు పైప్ లైన్ల లీకేజీలు గేట్ వాల్వుల వద్ద గుంతలతో నీటి సరఫరాలు మురికిగా మారుతున్నాయి వర్షాల సమయంలో మురికినీరు సరఫరా ఎక్కువగా ఉంటుంది వరాలు నెలలు గడుస్తున్న ఈ సమస్య పరిష్కారం కావడం లేదు ఈ నీరు తాగి ప్రజలు జ్వరాలు విరోచనాలు తదితర రోగాల బారిన పడుతున్నారు తక్షణం చర్యలు తీసుకోకుంటే ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో నీటి సరఫరా పరిస్థితి వస్తావ్యస్తంగా ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నీళ్లు విడుదల చేయాలని ఈఎంసి అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే



**ధరూర్ మేజర్ న్యూస్:** ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో భారీ వర్షాలు రావడంతో నారాయణపురం ఆల్మట్టి డ్యామ్ పూర్తిగా నిండిపోవడం జరిగింది. నెట్టెంపాడు ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు నీళ్లు రావడంతో నెట్టెంపాడు లిఫ్ట్ -1 ద్వారా నీటిని విడుదల చేయాలని ఈఎంసి నీటిపారుదల అధికారితో సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నుండి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఫోన్‌లో మాట్లాడడం జరిగింది. రైతులకు పంట పొలాలకు వరి నార్లు వేసుకొనె సమయం ఐనందున రైతులకుఎలాంటి ఇబ్బంది లేకుండా చెరువులు, కాలువలకు నీళ్లు నింపే విధంగా కృషి చేయాలని కోరారు.

## నీట్ పరీక్షలో మెరిసిన విద్యార్థిని అభినందించిన కలెక్టర్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన కుమారి యన్. అక్షయకు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. నీట్ పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించి ఎం బి బి ఎస్ సీటుకు అర్హత పొందినందున ఆమెతో పాటు వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. మునుముందు బాగా చదివి విజయాలను సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీవో రామచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు నెలల నుండి జీతాలు అందక ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ సిబ్బంది

**పదర, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గ్రామపంచా యతీలలో పనిచేస్తున్న సిబ్బందికి ఐదు నెలల నుండి జీతాలు అందక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గ్రామపంచాయతీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గ్రామపంచాయతీని నమ్ముకొని పనిచేస్తున్నామని అయితే సకాలంలో జీతాలు ఇవ్వకపోవడంతో పస్తులు ఉండేపరిస్థితి ఏర్పడిందని గ్రామపంచాయతీ సిబ్బంది ఆరోపిస్తున్నారు, నెలనెలా జీతాలు చెల్లిస్తేనే కుటుంబాలు గాడవడం ఎంతో కష్టమవుతుందని అయితే 5 నెలల నుండి జీతాలు చెల్లించకపోతే ఎట్లా బతకాలని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు, ప్రభుత్వం స్పందించి మాకు రావాల్సిన ఐదు నెలల వేతనం చెల్లించే విధంగా అవసరమైన చర్యలు తీసుకుని మమ్ములను ఆదుకోవాలని గ్రామపంచాయతీ సిబ్బంది ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# తెలంగాణలో గ్యారంటీ లేని కాంగ్రెస్ పాలన!

- ప్రజల్ని మభ్యపెడుతూ కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ
- రైతులకు 2 లక్షల రుణమాఫి వెంటనే చేపట్టాలి!
- ఇండ్లు లేని పేదలకు తక్షణమే ఇండ్లు మంజూరు చేయాలి
- బి.యస్.పి జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని పాలన కొనసాగిస్తుందని బి.యస్.పి నారాయణ పేట జిల్లా బొదిగెలి శ్రీనివాస్ విమర్శించారు. సోమవారం మక్తల్ పట్టణ కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షులతో పార్టీ బలోపేతం,ప్రజా ప్రభుత్వ వ్యతిరేక,ప్రజా సమస్యలపై పోరాటం గురించి పార్టీ నాయకులకు దిశా నిదేశం చేశారు. ఈ సందర్భంగా బొదిగేల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆరు గ్యారంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.రైతులకు ఇచ్చిన 2 లక్షల రుణమాఫీ,జీరో కరెంటు బిల్లులు, గృహలక్ష్మి పథకం కింద పేదలకు పక్కా ఇండ్లు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజా పోరాటం తప్పదన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్ర శేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరేందర్,మక్తల్ అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య,అసెంబ్లీ అధ్యక్షులు గువ్వల తిరుపతి,మక్తల్ మండల అధ్యక్షులు పరుశురాం, మాగనూర్ మండల అధ్యక్షులు సగరం రమేష్,కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి ఎర్ర కృష్ణ, బి.యస్.పి నాయకులు గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీదారులకు అడ్డగా మారిన ప్రవేట్ హాస్పిటల్స్

**- గద్వాల జిల్లా వైద్య శాఖ అధికారి డిఎంహెచ్ఓకి ఫిర్యాదు చేసిన పిడిఎస్‌యు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు**




**గద్వాల మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్‌ను సీజ్ చేయాలని దోపిడీదారులకు అడ్డగా మారిన ప్రవేట్ హాస్పిటల్స్ గద్వాల జిల్లా వైద్య శాఖ అధికారి డిఎంహెచ్ఓకి ఫిర్యాదు చేసిన పిడిఎస్‌యు టిఎన్ఎస్ఎఫ్ నాయకులు. ఈ సందర్భంగా టిఎన్ఎస్ఎఫ్-రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హలీం పాషా మాట్లాడుతూ బడుగు బలహీన పేద మధ్యతరగతి వాళ్లను ఆసరాగా చేసుకుని రాఘవేంద్ర హాస్పిటల్‌లో చికిత్సకి వచ్చిన రోగులనుంచి టెస్టుల పేర్లతో లక్షల రూపాయలు దండుకొని సరైన వైద్యం అందించకుండా గర్భిణీ స్త్రీ మరియు శిశువు మరణాలకు కారణం అవుతున్న హాస్పిటల్‌లో చనిపోయిన కుటుంబాలకు రాజకీయ నాయకులు అండదండలతో చనిపోయిన కుటుంబ సభ్యులకు కొంత డబ్బులు ఇచ్చి ఇలాంటి సంఘటనలు బయటకు రాకుండా రాఘవేంద్ర హాస్పిటల్ వారు కప్పిపుచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. నెల రోజుల వ్యవధిలో రెండు సంఘటనలు జరిగిన ఇద్దరు శిశువులు మరణించడం జరిగిందన్నారు, ప్రైవేట్ హాస్పిటల్ లో జననాల కన్నా మరణాల సంఖ్య ఎక్కువ అవుతుందని వారి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనలకు కారణమైన శ్రీ రాఘవేంద్ర హాస్పిటల్ను సీజ్ చేసి జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలను ప్రాణాలను శిశువుల మరణాలను అరికట్టాలని ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి ఫిర్యాదు చేస్తామని వారన్నారు. పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హాలింపాషా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉప్పేరు సుభాన్ పాలుగొన్నారు.

## చారకొండలో ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్




**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మిషన్ భగీరథ తాగునీటిపై సోమవారం ఎంపీడీవో ఇసాక్ హుసేన్ ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీరు ఇంటింటికి పూర్తి స్థాయిలో వస్తుంద లేద అని సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మిషన్ భగీరథ నల్లా ఉందా ఉంటే ప్రతిరోజు సరిపడ స్వచ్ఛమైన తాగునీరు వస్తున్నాయ లేదా అని విషయాలు అడిగి తెలుసుకున్నామని అన్నారు. మిషన్

## విత్యుత్ సమస్యను పరిష్కరించాలని డీఈకి వినతి



**చారకొండ, మేజర్‌న్యూస్:** మండలంలోని సిరుసన గండ్ల. రామచంద్రాపురం గ్రామాల్లో విద్యుత్ సమస్య అధికంగా ఉందని మస్యను పరిష్కరించాలని సోమవారం ఆయా గ్రామస్థులు జిల్లా కేంద్రంలో డీఈ శ్రీధర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సిర్సనగండ్ల, రామచంద్రపూరం గ్రామాలకు విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి వచ్చే సరఫరాల్లో చిన్నపాటి వర్షానికి విత్యుత్ బంద్ అవుతుందని డీఈ శ్రీదర్ కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. తక్షణమే డీఈ శ్రీధర్ స్పందించి విద్యుత్ ఏఈ కి ఫోన్ చేసి ప్రతి పదానలు పంపాలని ఆదేశించారు. త్వరలోనే గ్రామాలను సందర్శించి విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు తెలిపారు. కార్యక్రమంలో నారాయణ్ సందీప్ రెడ్డి, ద్యాప కొండల్ రెడ్డి. కల్లు సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్,
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి,
కోడేరు, తాడూరు, పేదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456